


భూపాల్

1953లో జన్మించిన భూపాల్ మంచి అనుభవం ఉన్న రచయిత. ప్రత్యేకంగా పిల్లలకై ఆరు కథల పుస్తకాలు, రెండు పాటల పుస్తకాలు, ఒక నవలిక రాశారు. ఇవే కాక పెద్దలకు ఐదు పాటల పుస్తకాలను, ఒక నవల, రెండు కథల పుస్తకాలు ప్రచురించారు. వీరు రాసిన పాటలు, కథలు దాదాపు అన్ని దిన పత్రికల్లో వచ్చాయి. వీరు రాసిన 'చదువు కోరిక' అనే పాటను 5వ తరగతి తెలుగు వాచకంలో పాఠంగా చేర్చబడింది. వీరికి మాభూమి లాంటి సినిమాలలో నటించిన అనుభవం కూడా ఉంది. ప్రత్యేకంగా పిల్లలకై కొమురం భీం పై తీసిన సినిమాలో కూడా నటించారు.

భూంపాప పాటలు



భూపాల్

భూంపాప పాటలు

ఆడుతూ పాడుతూ
వికసించు పాప

రచన

భూపాల్

అరిబండి బాలసాహిత్యం ట్రస్ట్

చిక్కడపల్లి, హైదరాబాద్-20 ఫోన్ : 27620887

భూంపాప పాటలు

ఆడుతూ పాడుతూ వికసించు పా

రచయిత : భూపాల్

చిత్రకారుడు : శివాజీ

ప్రచురణ సంఖ్య : 5

ప్రథమ ముద్రణ : మే - 2008

వెల : రు. 25/-

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి

హైదరాబాద్-20. ఫోన్: 27660013

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడు,

విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్లగొండ, గుంటూరు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

ముందు మాట

సహజ వాతావరణంలో ఆడుతూ పాడుతూ పిల్లలు బాగా నేర్చుకుంటారు. నేర్చుకున్న దాన్ని జీవితాంతం జ్ఞాపకం ఉంచుకుంటారు. దీన్ని ఆధారం చేసుకుని పేరు పొందిన బాల రచయిత భూపాల్ గారు 'భూంపాప పాటలు- ఆడుతూ పాడుతూ వికసించు పాప' అనే పేరుతో రాసిన పాటలను ఈ పుస్తక రూపంలో మీ ముందుంచుతున్నాం. ఈ పాటల్లో పిల్లలు నేర్చుకుని జీవితాంతం గుర్తించుకోవాల్సిన విషయాలు ఉన్నాయి. పల్లవితో సహా ప్రతి పాటలో నాలుగు చరణాలే ఉన్నాయి. ముద్దు ముద్దుగా మాట్లాడే పిల్లలకు ఈ పాటలు నేర్చుకోవడానికి ఎంతో సులువుగా వున్నాయి. ఇవి వారికి ఆనందాన్ని, విజ్ఞానాన్ని కలుగజేస్తాయి.

సీతాకోకచిలుకను మహబూబ్‌నగర్ జిల్లాలో 'భూంపాప' అని పిలుస్తారు. చిన్న పిల్లలకు ఎగిరే సీతాకోక చిలుకను పట్టుకుంటే కలిగే ఆనందాన్ని మాటల్లో చెప్పడం కష్టం. ఇలా పట్టుకునేటప్పుడు పిల్లలు పరిసరాలను గురించి ఎన్నో విషయాలను తెలుసుకొని ఆనందిస్తారు. అందువల్ల రచయిత భూంపాప పాటల ద్వారా బాలలకు ప్రతి రోజు గుర్తించుకోవాల్సిన కొన్ని అంశాలను చెప్పారు. ఆంధ్రజ్యోతి దిన పత్రిక ఈ పాటలను వరుసగా 1999 - 2000 కాలంలో ప్రచురించింది. ఈ పాటల్ని పుస్తక రూపంలో ప్రచురించే అవకాశాన్ని రచయిత అరిబండి బాలసాహిత్యం ట్రస్టుకు కలిగించారు. ఆనందంగా ఈ బాధ్యతను స్వీకరించింది ట్రస్టు. రచయిత అంగీకారంతో పాటల పల్లవిని మార్పు చేసి ఇప్పుడు మీ ముందుంచుతున్నాం. తన చిత్రాల ద్వారా కొన్ని పాటలకు ప్రాణం పోసిన శివాజీ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ఎడిటింగ్‌లో సహాయం చేసిన మోతుకూరి నరహరి గారికి ధన్యావాదాలు.

ఈ పాటలను మొదట ప్రచురించిన ఆంధ్రజ్యోతి దిన పత్రిక యాజమాన్యానికి ట్రస్టు పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

డా॥ అరిబండి ప్రసాద్‌రావు

మేనేజింగ్ ట్రస్టీ

అరిబండి బాలసాహిత్యం ట్రస్ట్

20-05-2008


హైదరాబాద్

సూచిక


సూచిక

గమనిక : కొన్ని పాటలలో పదాలపై 1 లేక 2 సంఖ్యలు ఇవ్వబడ్డాయి. వీటి వివరణ 38వ పేజీలో చూడండి.

ఆడుతూ పాడుతూ వికసించు పాప



స్నేహితులకు మేలు
చిన్నదైనను చాలు
చేస్తేనే పది వేలు....
ఓ చిట్టిపాప ....




పాడ పాడగ పాట
వచ్చునదియే నోట
నడిచినపుడే బాట...
ఓ చిట్టిపాప....

మండుటెండలో ఎంత
దాహమేయునో అంత
ఉంచు చదువున చింత...
ఓ చిట్టిపాప....

పొదరేసుట కన్న
పూలు పెట్టుట కన్న
నవ్వు ముఖమే మిన్న...
ఓ చిట్టిపాప....

శ్రద్ధ చదువున లేక
మొద్దు పనులకు పోక
బుద్ధి కుడితిలో ఎలుక...
ఓ చిట్టిపాప ....




సభ్యతెరుగని వాడు
చౌడు నేలల బీడు
స్నేహాన మారుతడు...
ఓ చిట్టిపాప....

కంచమందున చేయి
కడుగ తప్పగునోయి
బద్ధకించకు భాయి...
ఓ చిట్టిపాప....

మంచి పిల్లల మాట
మధువు పొంగెడి ఊట
మంచి గంధపు తోట...
ఓ చిట్టిపాప....

నలుపు కడిగితె పోదు
గెలుపు నెగ్గక రాదు
అలిగి పండితె కాదు...
ఓ చిట్టిపాప ....




గొర్ల మందకు పేరు
కులం గొప్పల తీరు
కుళ్ళు బుద్ధికి వేరు.....
ఓ చిట్టిపాప....

ఐదు వెయ్యిలు ముంచి
ఐదు దానము పంచి
వెళ్ళె ముక్తికి కంచి...
ఓ చిట్టిపాప....

పండుకొని చదువొద్దు
పరుగెత్తి పాడొద్దు
పనికి శ్రద్ధే ముద్దు....
ఓ చిట్టిపాప....

స్నానమాడని కంపు
దుస్తులిడువని కంపు
వానితో తెగదెంపు...
ఓ చిట్టిపాప ....




కాలయాపన తగదు
సమయమెప్పుడు నగదు
వృథా చేయుట వలదు...
ఓ చిట్టిపాప....

ఖర్చుకెరుగడు రీతి
ముడిచె పైసకు మూతి
డబ్బు దొరికితె కోతి....
ఓ చిట్టిపాప....

ఎద్దుకన్నను గొప్ప
తనువు తనదని చెప్ప
ఉబ్బి చచ్చెను కప్ప....
ఓ చిట్టిపాప....

భట్టి పెట్టుటగాదు
అర్థమైతే పోదు
చదువు కదియే పాదు....
ఓ చిట్టిపాప ....




మిత్రుడైనా మేలి
చేస్తివా ఎగతాళి
కొట్టునోయీ గోలి....
ఓ చిట్టిపాప....

పాతకొత్తన రాదు
ఈతలోతన రాదు
రాత నుదుటన లేదు...
ఓ చిట్టిపాప....

సోది తనదే పెట్టి
సొంత డబ్బా కొట్టి
'ఛీ' అనబడే పొట్టి....
ఓ చిట్టిపాప....

ఎట్లా? ఎప్పుడు? ఎందు?
తెలుసుకో అవి ముందు
ఇట్లె జ్ఞానము పొందు....
ఓ చిట్టిపాప ....




డబ్బు సుఖములు పంచు
డబ్బు విలువలు పెంచు
మంచినైతే తెంచు...
ఓ చిట్టిపాప....

దురుసు మాటల పలుకు
కయ్యమేదో గెలుకు
వాడె కాలికి ములుకు...
ఓ చిట్టిపాప....

జోకు విని ఆ ముక్క
నవ్వె అతడేం చక్క
ఇంద్ర ధనస్సు లెక్క...
ఓ చిట్టిపాప....

గురిసాధనను కోరు
పాటకదియే తీరు
చదువుకది జలతారు....
ఓ చిట్టిపాప ....




బాలికలు అని దెప్పు
బాలులకు అది తప్పు
అజ్ఞానమని చెప్పు.....
ఓ చిట్టిపాప....

పెద్దోళ్ళవద్దమ్మ
నీతి చెప్పొద్దమ్మ
చెబితె సరి దిద్దమ్మ....
ఓ చిట్టిపాప....

గమన సూత్రము కెల్ల
కాలమాగుట కల్ల
తెలియనోడే డొల్ల....
ఓ చిట్టిపాప....

చదివినంతనె ఇంపు
శ్రద్ధవుంటెనె సొంపు
లేదంటె అది కంపు....
ఓ చిట్టిపాప ....




కార్య దీక్షయె మేటి
లేదు దానికి సాటి
సూర్య కిరణమె పోటి...
ఓ చిట్టిపాప....

ఏ రోజు దారోజు
చదివితెనే తేజు[1]
లేదంటె మతి బూజు...
ఓ చిట్టిపాప....

నిలదీసి అడిగేటి
నిజమేదో తెలిసేటి
ఎవరు పిల్లల సాటి....
ఓ చిట్టిపాప....

కష్టజీవికి కూడు
తల దాచుకొన గూడు
ఉండదెందుకో చూడు...
ఓ చిట్టిపాప ....



జ్వరం వచ్చీ చిక్క
మంత్ర మేసీ మొక్క
గాల్లో దీపం లెక్క....
ఓ చిట్టిపాప....

నుదుటి రాతను తిట్టి
ఖర్మ ఫికరే[1] పట్టి
మరణ మొందెను జెట్టి[2]
ఓ చిట్టిపాప....

వానరుడె నరుడాయె
వనము పట్టణమాయె
మనిషి మృగమైపోయే...
ఓ చిట్టిపాప....

విద్యలందున పోటి
ఆటలందున భేటి
అన్నమాటకు సాటి......
ఓ చిట్టిపాప ....



కోరి పూవులు పేర్చె
గౌరి పూజలు తీర్చె
మురికి నీటను చేర్చె...
ఓ చిట్టిపాప....

తీపి మాటల నీతి
చిలుక పలుకుల గీతి
తుదకు తీయునుగోతి...
ఓ చిట్టిపాప....

దినము రాత్రులు క్రమము
నెలలు రుతువులు క్రమము
క్రమ శిక్షణే ఘనము....
ఓ చిట్టిపాప....

చదువు నేర్వనివాడు
పెదవి కదపని గోడు
గరిక మొలవని బీడు....
ఓ చిట్టిపాప ....



ఎవని శక్తిని బట్టి
వాడు భూమిని చుట్టి
అయ్యాడు జగజెట్టి....
ఓ చిట్టిపాప....

మీసముందని రొయ్య
కొర్ర మీనును మొయ్య
మూల్గి చచ్చిన దయ్య...
ఓ చిట్టిపాప....

చిరుమంద హాసమ్ము
సరిరాదు ఏ సొమ్ము
గోరంత దీపమ్ము....
ఓ చిట్టిపాప....

డాము కట్టిన దెవరు?

భూమి దున్నిన దెవరు?

వారి బతుకే బరువు....

ఓ చిట్టిపాప ....



మాట కుందును విలువ
మనలో మంచిని తలువ
మంచి గంధముచలువ...
ఓ చిట్టిపాప....

వత్తి పలుకక ఉన్న
వత్తు రాసుడు సున్న
వత్తు నెరుగర కన్న....
ఓ చిట్టిపాప....


పొడిచి పైపై కెక్కు
పొద్దు తూరుపు దిక్కు
చదువు పిల్లల హక్కు...
ఓ చిట్టిపాప....

గాలి మేఘం పట్టు

నదులు సంద్రము ముట్టు

భూమి సూర్యుని చుట్టు....

ఓ చిట్టిపాప ....




కుదురైన దస్తూరి
వద్దించినిస్తారి
కమ్మనగు కస్తూరి....
ఓ చిట్టిపాప....

చెంప దెబ్బలు కాచి
గోడ కుర్చీలేసి
'చదువు' అంటే బూచి...
ఓ చిట్టిపాప....

చిటికనేలీ గోట
పర్వతాలెత్తునట..
చిన్ని కృష్ణుని ఆట....
ఓ చిట్టిపాప....

తాత ప్రాణాలొడ్డ
పొందితిమి ఈ గడ్డ
దీన్ని వదలకు బిడ్డ....
ఓ చిట్టిపాప ....



ప్రేమ మీరిన అవ్వ
గుద్ది పెట్టెను బువ్వ
పిల్ల కడుపే నొవ్వ....
ఓ చిట్టిపాప....

కండ్లైన కడగడట
పండ్లైన తోమడట
పండ్లేమొ తింటడట...
ఓ చిట్టిపాప....

భక్తి భావమే చిమ్మ
లక్ష ఖర్చుతో బొమ్మ
నీట ముంచుటకమ్మ...
ఓ చిట్టిపాప....

జనుల మేలును తలిచె
మనిషి మనలో నిలిచె
ధృవతారయై మొలిచె....
ఓ చిట్టిపాప ....



దానగుణమనె మత్తు
కీర్తికే కసరత్తు
జుత్తు తిరుపతి సొత్తు...
ఓ చిట్టిపాప....

'నీటు' మీకే చెల్లె
శుభ్రమగు నీ వొళ్ళ
మంచు కడిగిన మల్లె...
ఓ చిట్టిపాప....

కలిపి చేయికి చేయి
పండు వెన్నెల రేయి
ఆడుకొనుటే హాయి....
ఓ చిట్టిపాప....

కమ్ముగున్నదె తింటె
నిమ్మలం అనుకుంటె
నమ్ము! కడుపాక పెంటె....
ఓ చిట్టిపాప ....



చెట్లు నరికిరి కనుక
పంచరంగుల చిలుక?
పిల్లలకు ఎట్లెరుక?....
ఓ చిట్టిపాప....

వడగళ్ళ వానొస్తె
ఆశ్చర్యమది చూస్తె
భయపడరుగా చస్తె!....
ఓ చిట్టిపాప....

చెట్ల తొఱ్ఱలు, గుహలు
జంతువులకు గృహాలు
మనిషికే కద మహలు...
ఓ చిట్టిపాప....

ఆట మరిచితిరెట్లు?
అడవి పచ్చని చెట్లు
అగ్గిబుగ్గైనట్లు!!....
ఓ చిట్టిపాప ....



మనిషి పోలిన కోతి
అంజనేయుని ఖ్యాతి!
రామకథదే నీతి?!....
ఓ చిట్టిపాప....

కపట నీతుల యోగి
మనసు నందున భోగి
చూడ అతడొక రోగి....
ఓ చిట్టిపాప....

ఏ కొండ కోననో
పక్షినై ఎగురుదునో!
ఎంత బాగుందునో!....
ఓ చిట్టిపాప....

చల్లగాలికి ఆడి
గొంతు విప్పక పాడి
నిదురపో అమ్మ ఒడిలో....
ఓ చిట్టిపాప ....



చినుకు చిటపట రాలె!
ఉరుము ఫెళఫెళ కూలె!
మది పొంగె బలెబలె!...
ఓ చిట్టిపాప....

దేవుడెదురొచ్చినా
దయ్యమై రెచ్చినా
జడుసుకోవచ్చునా!?...
ఓ చిట్టిపాప....

దేవుడిని నిలదీసి
ప్రశ్నలెన్నో వేసి
నవ్వుకోముసి ముసీ....
ఓ చిట్టిపాప....

అల్లరోడని తిట్ట
చదువు కొమ్మని కొట్ట
వాడు పంజర[1] పిట్ట....
ఓ చిట్టిపాప ....



అమ్మ పనులొకనాడు
నాన్న చేయగ చూడు
తల దువ్వ సరిపోడు....
ఓ చిట్టిపాప....

డబ్బు లంచం ఇచ్చి
చదువు మనుటొక పిచ్చి
జోలపాడుట గిచ్చి....
ఓ చిట్టిపాప....


తద్దినాలనె తంతు
మంద బుద్ధుల వంతు
సుద్ది ‘వేమన’ గొంతు...
ఓ చిట్టిపాప....

అంటుసొంటూ లంట

తిథులు వర్జ్యము లంట

వలదు అవి ఏ ఇంట....

ఓ చిట్టిపాప ....



మతం మత్తున కోత
నెత్తురంటిన చేత
దైవ ప్రార్థన చింత[1]....
ఓ చిట్టిపాప....

శివుడి తల మీదుండి
గంగ నిండుగ నిండి
పొర్లి పారునటండి!?...
ఓ చిట్టిపాప....


మంచి వారికి ఏల
పాప భీతనె[2] గోల
పాలు నలుపనుటేల?...
ఓ చిట్టిపాప....

వయసు మళ్ళీ రాదు

వగచి లాభం లేదు

వరద వెనుకకు పోదు....

ఓ చిట్టిపాప ....




నిదుర కన్నుల తోను
చదువు చదువుట మాను
నేను[1] మెదడుకు రాను...
ఓ చిట్టిపాప....

పగలు రాత్రీ పనులు
చెమట రాల్తురు'ఘనులు'
దొరల సొత్తట గనులు....
ఓ చిట్టిపాప....

మేడగట్టిన కూలి
తోట పెంచిన మాలి
బతుకేమొ సుడిగాలి...
ఓ చిట్టిపాప....

భరత దేశమునంత
బాల కార్మిక సంత
భవిత పగిలిన ముంత....
ఓ చిట్టిపాప ....



చంటి పిల్లకు పెళ్ళి
బుద్ధి అన్నది కుళ్ళి
మానవత్వము హుళ్ళి...
ఓ చిట్టిపాప....

కొలువు పోయిన క్షణము
పోలీసు దొర బలము
చిల్లి గవ్వకు సమము...
ఓ చిట్టిపాప....

బురద గుంటలో కప్ప
ఊత కర్రగ చొప్ప[1]
డబ్బు తెచ్చిన గొప్ప....
ఓ చిట్టిపాప....

కడుపు నిండిన తలపు
ముక్తి మార్గపు కొలుపు
ఆకలిదె తుది గెలుపు....
ఓ చిట్టిపాప ....




పెదవిపై ప్రేమల్లు
హృదయాలలో ముల్లు
బుద్ధి హీనుల కుళ్ళు....
ఓ చిట్టిపాప....

దేశమంతను చుట్టి
ఎన్నో సభలను పెట్టి
కడకు కరిచెను మట్టి....
ఓ చిట్టిపాప....

పాడు బుద్ధుల తోను
పడతాడు సైతాను
తన గుంతలో తాను....
ఓ చిట్టిపాప....

ధనము గర్వము హెచ్చి
మానవత్వము చచ్చి
తినసాగిరా పచ్చి....
ఓ చిట్టిపాప ....



బరువు బ్యాగులు మోసి
భుజము కాయలు కాసి
అయ్యెనే సన్యాసి....
ఓ చిట్టిపాప....

చదువు నేర్వని జనులు
మంద బుద్ధిలో ఘనులు
సగం చేసిన పనులు....
ఓ చిట్టిపాప....

పురుగు, పుట్టకు మొక్కె
ఏడు కొండలు ఎక్కె
ప్రజల ఆస్తులు బుక్కె...
ఓ చిట్టిపాప....

'కమ్మి'[1] తెలివిగ తిప్ప
ఉమ్మి అతికితె తప్ప
తుమ్మి 'సారీ' చెప్ప....
ఓ చిట్టిపాప ....




పుట్ట మన్నును తెచ్చి
చెట్టు కొమ్మను కుచ్చి
పెంచె వనమును బుచ్చి...
ఓ చిట్టిపాప....

పక్షి, పశువుల చెలిమి
పసుల కాపరి కలిమి
కడుపు ఆకలి కొలిమి...
ఓ చిట్టిపాప....

'నవ్వొద్దు', 'గెంతొద్దు'
'తుళ్ళి మాట్లాడొద్దు'
అవ్వ పెట్టిన హద్దు....
ఓ చిట్టిపాప....

చెట్లు విరిచే మొద్దు
కాలుష్య మనె హద్దు
దాటకుండుట ముద్దు....
ఓ చిట్టిపాప ....




దోమలీగెల[1] కూడు
తినగ తనువులు పాడు
పెంట కుప్పకుతోడు...
ఓ చిట్టిపాప....

సిరులు పొంగిన గడ్డ
ఆకలితో తడబడ్డ!
గొప్పలెందుకు బిడ్డ?...
ఓ చిట్టిపాప....

లేగ మెడలో గంట
పసివాడు దానెంట
స్కూలు బెల్లొక తంట...
ఓ చిట్టిపాప....

తెలుగు భాషదె కలము
తేట పాటల గళము
తల్లి పాలదె బలము....
ఓ చిట్టిపాప ....



చిరు కాగితం పడవ
వాన నీటను నడవ
తొక్కి పోయెను భడవ...
ఓ చిట్టిపాప....

వేరుశనగల పంట
పల్లి పట్టీ వంట
జేబులందుకె నంట....
ఓ చిట్టిపాప....

వాన నీటిలో పడవ
ఆట లొద్దని గొడవ
పెద్దోళ్ళ తీరువ....
ఓ చిట్టిపాప....

పిరికి తనమున బతుకు
దినము దినమున చితుకు
పారవేసిన మెతుకు....
ఓ చిట్టిపాప ....




దోస్తులందరు వుంటె
నవ్వుతూ మనముంటె!
అమ్మ రమ్మని అంటె!...
ఓ చిట్టిపాప....

మంచెపై పిలగాడు
చేత వడిసెల తాడు
కడుపు ఆకలి గూడు...
ఓ చిట్టిపాప....

బాల హక్కులు మరి
రాజ్యాంగమునకె సరి!
ప్రభుత రోగం ముదిరి!...
ఓ చిట్టిపాప....

సమయమెరుగని వాని
సోమరిగ ఉంటోని
స్నేహమెప్పుడు హాని....
ఓ చిట్టిపాప ....




దాగు దాగుడు మూత
దారి దాపున గీత
దాన్ని దాటితె కూత....
ఓ చిట్టిపాప....

కథలు సొంపుగ విన్న
కమ్మ తేనియ తిన్న
కలలు గన్నడు చిన్న....
ఓ చిట్టిపాప....

చెమట చుక్కలు విత్తి
పత్తి తోటల వృత్తి
పిల్ల వెండపై కత్తి...
ఓ చిట్టిపాప....

చదువు సంధ్యల కాటు
కంటి చూపున 'లేటు'[1]
'టీవీ'కి అలవాటు....
ఓ చిట్టిపాప ....



కొన్న వస్తువునంటు
ఉన్న చిల్లర కౌంటు
చేసుకొనుట ఎకౌంటు...
ఓ చిట్టిపాప....

రంగు రంగు 'బిల్ల'గా!
రూపాయి'చల్ల'గా!
చల్ల[2] ఉంది 'పుల్ల'గా!!...
ఓ చిట్టిపాప....

కాలమైతెనె జలము
జలము ఉంటేనె పొలము
పొలము పండితె బలము
ఓ చిట్టిపాప....

కొనుము మార్కెట్ కేగి
వస్తు నాణ్యత నెరిగి
చిన్న దైనను 'గురిగి'[1]....
ఓ చిట్టిపాప ....




చెరువు కుంటలు ఎండె
బతుకు దెరువులు మండె
రైతు ఆయువు నిండె...
ఓ చిట్టిపాప....

'జై కిసాన్' అని సాగె
కలల ఊయల లూగె
బురద నీళ్ళను తాగె....
ఓ చిట్టిపాప....

స్వాతంత్ర్యమిన్నేండ్లు
కరువు నాటిన ముండ్లు
నూటొక్క కడగండ్లు....
ఓ చిట్టిపాప....

బుడుగు బుడుగో నడు
పరుగు పరుగో పడు
పాలో నీళ్ళో కుడు[1]....
ఓ చిట్టిపాప ....




స్వర్ణాంధ్ర దేశమట
హెటెక్కు యోచనట
తాగు నీరు కటకట...
ఓ చిట్టిపాప....

గంతు లేసిన తప్పు
గొంతు విప్పిన తప్పు
అంటె తాతకె ముప్పు....
ఓ చిట్టిపాప....

హరి ఎక్కునట గద్ద
హరుడెక్కునట ఎద్దు
నరుని నడకే ముద్దు....
ఓ చిట్టిపాప....

తుమ్ము శకునము నమ్మి
దమ్ము[1] నాపిన సామి
తనువు బాసెను సుమ్మి...
ఓ చిట్టిపాప ....



గండపెండేరంబు
గజిబిజిగ కవనంబు
గాలిముడిసైనంబు....
ఓ చిట్టిపాప....

పెద్ద వారిని ముందు
పలకరింపాక విందు
వెంరుపు ఉరుముకు
ముందు....
ఓ చిట్టిపాప....

శిశువు యోచనమిన్న!
ప్రశ్న వేయక ఉన్న
ప్రగతి అన్నది సున్న!!
ఓ చిట్టిపాప....

వివరణ

పేజీ	పదము సంఖ్య	వివరణ
12	1	చురుకు, వాడి, పదును
13	1	విచారము, చింత
13	2	వస్తాదు, మల్లయోధుడు
17	1	విస్తరి
20	1	పెంటయే/ చెత్తకుండియే
23	1	పంజరంలోని
24	1	వృథా
24	2	భీతి అనే
25	1	అహము
25	2	రాదు/ఎక్కదు
26	1	జొన్న, సజ్జ ఎండిన కాండము
29	1	కాగితము, పేజీ
30	1	దోమలు, ఈగలు వాలిన
34	1	క్రమంగా తగ్గుతూ పూర్తిగా కోల్పోవడం
34	2	మజ్జిగ
35	1	చిన్న మట్టి పిడత
36	1	కుడుచు, తిను, తాగు
37	1	ఊపిరి, శ్వాస